గోలకొండ పత్రిక

102948

ప్రతి సోమ, గురువారములందు వెలువడు ఆంధ్ర వార్తా పత్రిక

సంపుటము ౧౯ — హైదరాబాదు దక్కను — తారణ సం. శ్రావణ శు. ౭ [౨౧-౧౦-౧౩౫౩ఫ] గురువారము — సంచిక ౨౪

హిట్లరు పారిపోవటానికి సిద్ధంగావున్నాడు.

హిట్లరు తన అనుచరులతోసహా పలాయనం చిత్తగించటానికి (౬,౦౦౦) మైళ్ళు పరియాణానికి సరిపోయే పెట్రోలు నిండివున్న విమానాలను సిద్ధంగా వుంచుకున్నాడనీ టాంబు టర్ వార్తాసంస్థ తెలుపుచున్నది.

...

జర్మనీలో అంతఃకలహాలు చెలరేగితే హిట్లరుకు వ్యతిరేకంగా విప్లవం తల ఎత్తింది. తూర్పు ప్రష్యాయుద్ధపట్టణమైన కోనిగ్స్‌బర్గులో అప్పుడే సైనిక పరిపాలన ఏర్పడ్డది. అని మాస్కో రేడియో ప్రకటించింది.

...

"హిట్లరు తనశక్తిసామర్థ్యాలను దుర్వినియోగం చేస్తున్నాడు. గాబట్టి సైనికాధికారంపై అధికారం వలాయించేవాడుమ అతనికి పోయింది. అందుకు తోడిప్లవం లేవదీయబడింది. తనుక అధికారం వున్న ప్రతిసైనికుడు ఈ ఉద్యమంలో పాల్గొని హిట్లరుకియంత్రాన్ని అంతమొందించవలెననీ జాక్ ఐకె ఉదయ "స్వతంత్రజర్మనీ" రేడియో ప్రకటించిందని ఒక లండను వార్త తెలుపుచున్నది.

...

గొప్ప జర్మను సైనికాధికారులతో కూడు కొన్ని ప్రభుత్వదర్గమంటికి కొత్తగా ఏర్పడ్డదనియు ఆ ప్రాంతాల్లోవున్న నాజీలనునిర్బంధించారనియు ఒక జర్మను రహస్యరేడియో ప్రకటించింది.

...

హిట్లరు నిర్బంధించబడు పోవచ్చు కానిసైనికశక్తిపమాత్రం చెలరేగింది. ఉమఖాసీరులు పెరు. కొన్ని ఆవశ్యకస్థానాలను ఆక్రమించుకున్నాడని తెలుస్తున్నది. సైనికులకు మ్యూనిక్, స్టట్‌గార్డు, లీపిజిగ్ పట్టణాలలో పోరాటాలు జరుగుతున్నవి కాని ఈ పోరాటాలు ఎప్పుడొచ్చేనెరకు పెద్దగా కేవలి గూడ తెలుస్తున్నది.

కొత్తజపాను ప్రధానమంత్రి జనరల్ కొయిసో యుద్ధ అవసరాలను నెరవేర్చటానికి ఎలాగో, పరిష్కరించటానికి ఇతరుల సహాయం(తూర్పు)ఆసియా సాధనానికి జపానీయులందరు లేకుండా అవసరమైనట్లుకనిపెట్టాలని ఆప్పుడే సార్థకతతోనే మనస్సుకుల్లో చెప్పారు.

ఫ్రాన్సులోని రెక్కల బాంబుల స్థావరాలపై ౨౨ జూలై మధ్యాహ్నం రాయల్ వైమానికదళం బాంబువర్షం కురిపించింది.

...

జర్మనీలోని స్క్వైన్‌ఫర్ట్ బాల్‌బేరింగ్ ఫ్యాక్టరీలపై అమెరికను వైమానికదళము బాంబులను గుప్పించింది.

...

౨౨ జూలై నాటి ఉదయంపైనా దక్షిణఇంగ్లాండుపైనా మామూలుగా ఎక్కువగనే రెక్కల బాంబులను జర్మనులు పంపిరి. విమానవిధ్వంసక ఫిరంగులు గాల్చి అనేక రెక్కల బాంబులను పడగొట్టబడ్డవి.

...

జర్మనులు బ్రిటిషుఖైదీలను హత్యచేసినారని ఈ మధ్య బ్రిటిష్ విదేశాంగమంత్రి ఆంథోనీ ఈడెన్ చేసిన ప్రకటనను జర్మనుప్రభుత్వం ఖండించింది.

...

౧౬,౦౦౦ అమెరికను విమానాలు ౧౬,౦౦౦ టన్నుల బాంబులను ఇటలీ జర్మనులపైన అందు మొత్తంగా రెక్కలబాంబుల స్థావరాలపైన గుప్పించినవని మిత్రరాజ్యాల ప్రధానయుద్ధకార్యాలయంనుండి ఒక విశేషం తెలియచేస్తున్నాము. ఈ దాడుల ఫలితంగా రెక్కలబాంబుల వర్షాలు చాలా తగ్గిపోయినవి.

...

సర్ శామ్యూల్ హోర్ అను అనేక అధికారులు తెలుపుచున్నారు. అందు ఇటలీలో జనరల్ ఫ్రాంకో, ఇద్దరు విదేశాంగమంత్రియైన అస్పినోమో కుభార్య హెర్జాభార్య దగ్గరకు జర్మనులు తమ భార్యలతో కలసి వెళ్ళి చేసినారు.

ఈ వార్త రాజకీయవర్గాలలో ఆందోళన కలిగించిది.

...

"అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ అమెరికా" ఆధ్వర్యంలో న్యూయార్కునుండి ప్రచురింపబడుచున్న దీనిపతంను హిందూదేశంలో చెందినవార్తలు చేరుటలేదని ప్రకటించారు. ఇప్పుడు చేస్తున్నచో ఏమియు తెలియుట లేదు. తెలుస్తున్న దైనా ప్రజలకు భారతీయులు భారతీయులు కాక వేరే ముఖ్యప్రాంతాన్ని ప్రకటించడంలో హైదరాబాదు పాపాలకు వ్యక్తులలో కలిసింది.

సహాయ నిరాకరణం విధ్వంసక చర్యగాదు

తెలిసిన వివరాలను బయట బెట్టడం విద్యుక్తధర్మం

పంచగని, జూలై ౨౩

నేను పత్రికావిలేఖరితో మహాత్ముడిట్లు పలికెను:-

"సింధూశాసనసభా సభ్యుల కొక సభ్యుడు వెళ్ళకుండా నిరోధం కలిగించెను, ఈనిరోధాన్ని సమర్థిస్తూ సింధు రాష్ట్రీయ శాఖామంత్రి యిట్లు చెప్పినట్లు తెలుస్తూంది:— "గాంధీజీ విడలిపెట్టిన తరువాత ఇండియాలో ఆగస్టు మళ్ళీ విప్లవాత్మక ఉద్యమాన్ని ప్రారంభించినట్లు తెలుస్తూంది, ఈ ఉద్యమానికి వెనుకనున్న నాయకులు మళ్ళీ యీ ఉద్యమాన్ని నడిపించటానికి ప్రయత్నిస్తూవున్నారు "ఈ సందర్భంలో యీ రాష్ట్రీయశాఖామంత్రి మార్టిన్ రోడ్ హోమ్‌డిపార్టుమెంటులో విచారణలో ఉన్న ఖైదీలు మగ్గురు కరాచీ జైలునుంచి తప్పించుకొన పోయినసంగతిని ఉదాహరించి "ఇదంతా ఆ ఉద్యమ పునఃప్రారంభానికి జరుగుతున్న సన్నాహాలే" నన్నారు.

"నేను జైలునుంచి బయటికివచ్చిన తరువాత తెలుసుకొన్న భగోటా అంతా సింధు రాష్ట్రీయ మంత్రి చెప్పినదానికి కేవలం భిన్నంగావుంది, ఆయన సరియైన భగోటా అందకపోవటంవల్ల ఇలా చెప్పి వుండవచ్చు? తను తెలియచేసిన విషయాలను ప్రజలకు తెలియచేయుట అతని విద్యుక్తధర్మం కాదా? ఆ నాయకులు ఎవరు? ఏది విప్లవాత్మక ఉద్యమం? కరాచీజైలునుండి విచారణలో ఉన్న ముగ్గురుఖైదీలు తప్పించుకు పోవటానికి, మళ్ళీ ప్రారంభించారని చెబుతున్న విప్లవాత్మక ఉద్యమానికి ఏ సంబంధ మున్నట్టువుంది, ఈ రెండును ఏ సంబంధాలను చెప్పటం - అవసరం, భారతస్వాతంత్ర్య వ్యతిరేకులు యీ మంత్రిచేసిన ప్రకటనను వినియోగించుకొని స్వాతంత్ర్య సముపార్జనం, చేస్తున్నా ప్రయత్నాలను విఫలం చేయవచ్చును. అంతవరకే యీ ప్రకటనను నేను గమనించవలసి వచ్చింది; నావరకే సిద్ధముతోను భారతస్వాతంత్ర్యాన్ని శాంతియుతమార్గాన్నవలంబించి సంపాదించటానికి కాంక్షిస్తున్నాడని నేను భావిస్తున్నాను; ఈ ఆందోళనకర సమయంలో మొదటనుంచి పత్రికలద్వారానేమి, కాంగ్రెస్ సభ్యులతో జరిపిన ప్రసంగాలద్వారానేమి, ఇతర ప్రసంగాలద్వారానేమి నేను విధ్వంసకచర్యలను పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని నిరూపించటానికి ప్రయత్నిస్తూవున్నాను. సహాయనిరాకరణ ఉద్యమాన్ని ప్రారంభించటానికి నాకు అవకాశం లభించలేదనీ, నా నిర్బంధంతో అఖిలభారత కాంగ్రెస్ సంఘం నాకిచ్చిన అధికారం అంతమొందినదనీ, అనారోగ్యకారణంవల్ల నన్ను ప్రభుత్వం విడిపెట్టినా ఆ అధికారం మళ్ళీ నాకు సంక్రమించదనీ స్పష్టంగా పలికాను, అసలు సహాయనిరాకరణ ఉద్యమం విధ్వంసకచర్య కాదు ఒకవేళ ఆ ఉద్యమం విధ్వంసకచర్యయేనని అంటున్నారని చెప్పుకున్నప్పటికీ కాంగ్రెస్‌తరుపున దానిని సాగించటానికి ఏవ్యక్తికి అధికారం లేదు. అయితే, నిర్మాణాత్మక విధానమునప్పటికీ శాంతియుతమైన కాంగ్రెస్‌గా సాధారణ కార్యకలాపాన్ని సాగించాలని నేను చెప్పాను. నాప్రతిపాదనకు ఏవ్వరో ఏమియైనప్పటికీ గౌరవించకుండా పూర్వపు ఆందోళనను మొదలుపెట్టరాదు, సమావేశమంటివి సాధారణ కాంగ్రెసు కార్యకలాపాన్ని ప్రభుత్వంగా ఆటంకపరచ కూడదు."

గాంధీజీ ప్రార్థన సమయంలో గోల

పంచగని జూలై ౨౩ —

నేటిసాయంకాలము మహాత్ముని ప్రార్థనా సంకేతం పడమందు యువకులకొందరు తగ్గపెట్టిరి. పాకిస్తాను కాంగ్రెసును తిరస్కరిస్తూ నినాదాలు లేవదీసిరి, వీరుహిందూ సంస్థకు చెందినవారై ఉంటారని తెలుస్తున్నది.

నేటికి పదునెనిమిదేండ్ల క్రితం సరిగా యీరోజుననే కస్తూరిబా గాంధిగారు మరణించారు అందువల్ల మహాత్ముడు తన కుటీరములో ఉదయ ప్రార్థనలు చేసెను. మధ్యాహ్నము కొంతసేపు నూలువడికెను.

సాయంకాలం ఏడుగంటలకు మామూలుగా సాయంకాల ప్రార్థనలకు జరిగే పాఠశాల విద్యాలయానికి వెళ్ళెను. ప్రార్థనలు ముగిసినాక పూనానుంచి వచ్చిన ఒక యువకుడు నిలబడి గాంధిజీని ఇట్లు ప్రశ్నించెను.

మతసమస్యలను గూర్చి కొన్ని ప్రకటనలు పత్రికలలో కనిపిస్తున్నాయి వాటితో మీకు సంబంధమున్నట్లుగూడా వ్యక్తులు చెప్పుతున్నారు. ఇవన్నీ మీ ఆమోదంతోనే ప్రకటించారా?"

"ఔను, వాటిని సరిగానే ప్రకటించారు. వాటి నన్నిటిని నేను ఆమోదించాను" అని గాంధిజీ సమాధానమిచ్చారు.

"అయితే ఆ అభిప్రాయాలను నేను ప్రతిఘటిస్తున్నాను" అని ఆయువకుడు అరిచెను.

"ఇది ప్రార్థనామందిరం మత సమస్యలను గూర్చి ఇక్కడ చర్చించకూడదు" అని గాంధిజీ అన్నాడు వెంటనే అక్కడున్న వారిలో కొంతమంది పాకిస్తాను గాంధిజీకి వ్యతిరేకంగా నినాదాలు పెట్టిరి.

ప్రకృతి సౌందర్యముకు ప్రసిద్ధి మహాత్మగారు చేస్తున్న తలుపులో కొందరు ఎట్టి పరిస్థితుల కలగకుండా బయటికి వెళ్ళిన తరువాత అక్కడ తన కారులవద్ద కర్రలతోను, ఏమి నినాదాలి చ్చుకుంటూ చుట్టుముట్టారు. మిగతావారిని నల్లజెండాను ప్రదర్శించాలని తెల్పిపోయిరి.

ఈసభ జరుగుతున్నప్పటికి మహాత్ముడు ప్రశాంతంగా ఒక బల్లమీద కూర్చుండెను, అల్లరి ముగిసిన తర్వాత కొన్నినిముషాలు అక్కడనుండి బయలుదేరి వెళ్ళెను పోలీసులు వచ్చిన వారి జయజయ నినాదాలు పెట్టిరి.

ఆందోళనకారులు హిందూసంస్థ లేవదీసినట్లు గాంధీజీ వర్గం సామూహికమైన ప్రయత్నం గూడ చాలామంది గాంధిజీకి తెలియును.

కాలమానము

సుళువు, ౧౯-౧౦-౫౩

భూమి వర్షవిరామం అన్న వర్షాపాతాలకు కొన్ని దినాలు నిరుడుయున్నను వర్షములు కొన్నిచోట్ల పడెను. మా యీరోజున వర్షం మాసముల వరకు కురిసినట్లు.

నేతనిరంగం

సుమారు గుంటూరు ఆనవాయితీగాండ్లు ఒక భీలు విధించుటకు నేతకార్మికులు యేర్పాటు చేసియుండిరి. ఐదు రోజులనుండి ఈ తాలూకా పనులు కొన్నిచోట్లు మిగులు శిక్షలు వేసిరి చేనేతలు ఉపాధులు మూసుకున్నారు.

గ్రంథాలయం

ఆంధ్రగ్రంథాలయం నిర్మాణము జరుగుచున్నది. గ్రంథాలయ ప్రయత్నాలు జరుగుచున్నవి.

వర్తకసంఘ ఎన్నికలు

వరంగల్, జూలై ౨౩.

వరంగల్ వర్తక ఉద్యోగ సంఘం మొదటి ఎన్నికలు జరుగబడి యీ క్రింది కార్యవర్గము ఎన్నుకొనబడెను.

(౧) అధ్యక్షులు, శ్రీ నారాయణ స్వామి గారు

(౨) ఉపాధ్యక్షులు శ్రీ వెంకట ఆనందరావు గారు.

(౩) కార్యదర్శి. శ్రీ ఆర్. శ్రీరాములు నాయుడు గారు.

(౪) సంయుక్త కార్యదర్శి శ్రీ గోవింద స్వామి గారు

(౫) కోశాధికారి శ్రీ వెంకట్రామయ్య లక్ష్మీనారాయణ గారు.

మరియు, కార్యనిర్వాహకసభ్యులుగా కొందరు ఎన్నుకొన బడిరి.

నిషేధం! అన్యాయం!!

స్వామీ రామానంద తీర్థగారు బేగంపేటలో ఒక బంగ్లాలో భక్తిసమస్య, ప్రభుత్వము, మున్నగువిషయాలపై వివిధోపన్యాసములు ఇవ్వగలవారిచే ఇప్పించి శిక్షణను పొందదలచినవారి కేర్పాటుచేసియుండిరి.

ఇప్పుడు హైదరాబాదు ప్రభుత్వమువారు దానిని నిషేధించినారు- రాజకీయ శిక్షణాలయముగా రాష్ట్రీయకాంగ్రెసువారు కేన్వాసు గా ఏర్పాటుచేస్తే అది అక్రమసంఘమని ప్రభుత్వమువారు ప్రకటించినారు.

భూరి విరాళము

ఒక పేదవిద్యార్థి సహాయార్థం నూరురూపాయలు ఇచ్చినారు. చెల్లించడమే కాక తరువాత కూడా సహాయం చేయగలమని తెలిపినారు.

గోలకొండపత్రిక

తారణ సం॥ర శ్రావణ శు 2 గురువారము

ఉర్దూ మహాసభ

మన హైదరాబాదు అదృష్టమేమో యీమధ్య అఖిలభారత మహాసభలు మననగర రాజధానిలోనే కొల్లలుగా జరుగుతున్నవి. అందు ఉర్దూ మహాసభ యొకటి.

ఉర్దూ మహాసభ విజయవంతముగా సాగిపోయినందులకు దాని కార్యకర్తలనభినందించుచున్నాము. ఒక సోదరభాష బలేబాగుగా వృద్ధికి వచ్చుచున్నందులకు సంతోషించుచున్నాము. దానికి నిత్యాభివృద్ధిని, అర్థవ్యాప్తిని కోరుచున్నాము. ఉర్దూ మాతృభాషగా కలవారు దానికై తమధనమును, తమకాలమును త్యాగముచేసి ఆదర్శప్రాయముగా సేవచేయుచున్నారు. అది ఇతరభాషలవారి కంతాచక్కని అనుకరణీయాంశమని నొక్కి చెప్పుచున్నాము. అందరిమెచ్చుట మనకెందుకుగాని భాషాభిమానము ఇంచుమించు పూర్తిగా లోపించిన మన తెలంగాణా ఆంధ్రులు మాత్రము ఉర్దూ భక్తులనుండి గుణపాఠము తప్పక నేర్చుకొనవలెనని కోరుచున్నాము.

ఉర్దూభాష అదృష్టమేమో భారతీయ సకలరాజన్య చూడామణులను ఆదర్శప్రభువులని, చరిత్ర ఖ్యాతిగాంచిన వారును అయిన శ్రీ సప్తమ ఆసఫజాహీ ప్రభువుగారి పోషకత్వము దానికి సంపూర్ణముగా లభించినది. శ్రీవారు ౫ఠ సంవత్సరము ఉర్దూ భారతీయ ముసల్మానుల మాతృభాషయని సెలవిచ్చి యుండిరి. ౧౧ షెహరేవర్ ౫౪ ఫ॥ నాడు సుబేదక్కన్‌లో శ్రీవారు ఇట్లు వ్రాసిరి. "ఉర్దూభాష (అరబీ ఫార్సీ తర్వాత) మూడవస్థానము వహించును ఎందుకనగా ఇది మాతృభాషయై యున్నది- అనగా ఇస్లాంమతమునకు చేరిన వారి మాతృభాషయై యున్నది నాల్గవది ఇంగ్లీషు. ఎందుకంటే ఇది మతగ్రంథముల భాష"

శ్రీ వారిభావములో ఈ నాల్గే ఉత్తమభాషలు. అది ౧౩౫౧ ఫసలీ నాటిమాట. సరిగా ఒక సంవత్సరము తర్వాత ఈ షెహరేవరులో శ్రీవారు ఉర్దూమహాసభకిట్లు సందేశము అంపిరి.

"నా రాజ్యములో వివిధ భాష లున్నవి అవి నాకు నా ప్రజలవలెనే ప్రీతిపాత్రమైనవిగా నున్నది."

దీనినిబట్టి ఉర్దూతోపాటిగా శ్రీ ఆసఫజాహీ రాజ్యములో ఇతర భాషలు కూడా ఉన్నవని శ్రీవారు తెలిపియున్నారు. శ్రీవారి దృష్టికి ముల్కీభాషలు వచ్చుటచేత అవి వారికి ఉర్దూవలె ప్రీతిపాత్రమని వారనుటచేత ముల్కీభాషలకు మంచిదశ ప్రారంభమగుచున్నదని విశ్వసింపవచ్చును.

ఉర్దూకు మంచి ప్రాబల్యమున్నదంటిమికదా. రెండవ ప్రాబల్యము హైదరాబాదు ప్రభుత్వము. ఈ ప్రభుత్వానికి ఉర్దూ ఏకైకభాషయై పోయినది. పూర్వకాలములో అనగా మొగల్ సామ్రాజ్యములో విదేశీభాషయగు పార్సీ రాజభాషగా నుండెను. ఇప్పుడు దాని స్థానములో ఉర్దూ ఈ రాష్ట్రములో వ్యాపించినది. ఉర్దూ మహాసభలో తెలుపబడెను. కాని పార్సీ విదేశీభాషయైనా అది దేశీభాషలను పూర్తిగా తొలగించి యుండలేదు. పూర్వపు గోలకొండ ప్రభువులు పార్సీనే రాజభాషగా నేర్పాటుచేసి యుండిరి. కాని వారి పార్సీ సనదులతోపాటు తెనుగు సనదులు కూడా ఇచ్చుచుండిరి. ఆజ్ఞలు తెనుగులో కూడా యిచ్చుచుండిరి. మొన్న మొన్నటివరకే ఆచారియుండెను ౫౦ ఏండ్లక్రిందట కూడా తెనుగు సమనులు, తెనుగు హుకుములు జారీ అయినవని చాలా మందికి తెలియును. బిజాపూరు సుల్తానులు పార్సీని తొలగించి ముల్కీ-మరాటీని ప్రభుత్వభాషగా నేర్పాటుచేసిరి. ఇట్లే ఇతర సుల్తానులు దేశభాషల పోషించిరి- పూర్వము పార్సీవల్ల ముల్కీభాషలకు బుద్ధిపూర్వకమగు అపకారము అంతగా కలిగి యుండలేదు.

ఉర్దూకు ౨ ప్రాబల్యములు ఇంకను చాలా కలవు. మన ప్రధానామాత్యులు దానికధ్యక్షులైనారు. ఇంతకు పూర్వము మన గొప్ప గొప్ప నవాబులు అధ్యక్షత వహించి దానిని వృద్ధికి తెచ్చిరి. అయితే ఈ నవాబుల ప్రజల భాషమాత్రము ఉర్దూకాదు!!

ఉర్దూ హిందూముస్లిం సమిష్టిభాష అని కొందరంటున్నారు. అది ముసల్మానులభాషయు, మన మ.ఘ. నిజాంప్రభువుగారు సెలవిచ్చినది పైన ఉదాహరించినాము. ఈ రెండు భాషలలోను కొంత సవరణ అవసరమని సవినయముగా మనవి చేసుకొనుచున్నాము ఉర్దూకు విదేశీలిపి ఆధారము. హిందీకి దేశీలిపి ఆధారము ఇప్పటి ఉర్దూకు అరబీ పార్సీ పదాలు ప్రాణలింగాలు. ఈమాట మాదికాదు. మ. ఘ. వ. ప్రభువుగారే యిటీవల నే ఉర్దూ బాగా నేర్వడంచిన అరబీ పార్సీ భాషల నేర్చుట అవసరమని సెలవిచ్చియుండిరి. హిందీకి కేవల సంస్కృతం ప్రాణలింగము. ఈకారణంచేత ఉర్దూ సమిమిష్టిభాష అని చెప్పుటకు వీలు లేక పోయినది. ఉర్దూను ముసల్మానులందరున్నూ మాట్లాడరు. లక్షలకొలది ముసల్మానులకు ఉర్దూ రాదు మాపిళ్లాలు, లబ్బేలు, పింజారీలు, కచ్చీమెమనులు, హామైమనులు, బోరాలు, ఖోజాలు, పఠానులు, బంగాలీ ముసల్మానులు, సింధీముసల్మానులు, ఉర్దూ మాట్లాడరు వీరు క్రమముగా మళయాళం, ద్రవిడం, తెనుగు, గుజరాతి, పుష్తు, బంగాలీ, సింధీభాషల మాట్లాడుదురు. వీరుకాక మరాటీ, ఓఢ్రప్రాంతాల ముసల్మానులు పలువుల మరాటీ, ఊరియాభాషలు మాట్లాడుదురు.

ఉర్దూ షాజహాన్ కాలములో జన్మించినదంటారు. ఇంతలోనే ఇది సమిష్టిభాషయెట్లయ్యెను. అంతకు పూర్వము అట్టిభాష లేకుండెనా? ఈ సమిష్టినా దాన్ని చక్కగా విమర్శించుట అవసరము షాజహానుకంటే ముందు హిందీ ఉండినది తులసీరామాయణాదులభాష మనకర్థమునౌను షాజహాన్ కాలములో పార్సీ అరబీ పదాలను జోడించి ముసల్మానులు హిందీని ఉర్దూగా చేసిరి. దానికితోడుగా పార్సీలిపినే వారు గ్రహించిరి. దేవనాగరలిపిని పరిహరించిరి కావున ఉర్దూ హిందీ వేరైపోతున్నదనికొందరనుచున్నారదము ఈనాటిమాట కానేరదు. షాజహాన్ చక్రవర్తి కాలములోనే ఈ వేర్పాటుబీజము మొలకెత్తినది. ఇప్పుడు మరింతవృద్ధియైనది. పూర్వము తెనుగు కన్నడభాష లొకటిగానుండి నట్లు తోచుచున్నది. క్రమేణ అవిభిన్నమైపోయెను. అదేవిధముగా హిందీ ఉర్దూలు భిన్నస్వరూపాలు తాల్చుచున్నవి ఈరెండున్నూ మరల ఒకటికావలెనంటే మొదట ఉభయభాషల కేకలిపి కావలెను. ఉర్దూలిపి చాలా లోపభూయిష్ఠమై యున్నది అదెట్లో నిరూపించుటకై పెద్దచర్చ అవసరమే లేదు. ఒక మౌల్వీచేత తెనుగుపద్యముకాని సంస్కృత శ్లోకముకాని వ్రాయించి యింకొక మౌల్వీచేత చదివించితే క్షణములో తెలిసిపోతుంది! ఈ రెండుభాష లొకటియగుటకు ఏదైనా ఒక మూలభాషను ఆధారం చేసుకొనవలెను. కాని ఒకరు అరబీ ఒకరు సంస్కృతం అంటే వివాదం కుదురదు. రెంటినుండి కొంత కొంత తీసుకొనండి తలాసగం చెడండి అనే పరిష్కారం తిక్కపరిష్కారం. అది కుదురనేకుదురదు. ఉస్మానియా విద్యాపీఠములో మొదటిరెండు మూడేండ్లలో సాంకేతిక పదాలు దేశీపదాలతో విశేషముగా కూడియుండెను: కాని ఆ పదాలకులాగి పారవేసి వాటికిమారుగా అరబీపదాలను సృష్టించిరి, ఈసృష్టివల్ల భాష సులభమైనట్లా లేక కఠినమైనట్లా? ముందు కాలములో హైదరాబాదు ఉర్దూను అర్థము చేసికొనుటకు అరబీమౌల్వీతనం అవసరమగును. ముసల్మానులలోను జనసామాన్యం ఈ అరబీ సమాసాలతో కూడిన సాంకేతిక పదాలను అర్థముచేసికొనదు. ఉర్దూ మహాసభాధ్యక్షులగు శ్రీ ఛత్తారీనవాబ్ సాహెబ్ గారు ఉర్దూను సులభము చేయవలెనని అన్నారు. శ్రీమన "దారుత్తర్జుమా" (అరబీ సమాసం!) ఆపని చేయుచున్నదా? దాయిరతుల్ మారిఫ్ (మరొక అరబిసమాసం!!) దానికిదోహదమిచ్చుచున్నదా? లేదనిచెప్పవచ్చును.

ఉర్దూకు హైదరాబాదు రాష్ట్రములో ఏ అవలంబనము ఉన్నదో అట్టి అవలంబనములో దశాంశముకాదు శతాంశమైనా మూడుముల్కీభాషలకున్నదా? ఉర్దూ అభివృద్ధిని ముల్కీభాషలవారెట్లు కోరుచున్నారో ఉర్దూవారట్లు ముల్కీభాషలఅభివృద్ధినికోరుచున్నారో? అకోరిక ఇంతవరకు ఎక్కడకూడా వ్యక్తము కాలేదు.

మ. ఘ. వ. నిజాం ప్రభువుగారు చాలా గొప్పభావాన్ని ప్రకటించినారు.

"నాప్రియమైన ప్రజలవలెనే నా రాష్ట్రములోని భాషలన్నీ నాకు ప్రియమైనవి,

ఎంతటి ప్రియమగుమాట! ప్రభుత్వమువారు ఈగొప్పభావాన్ని గమనింతురుగాక. ముల్కీభాషలకున్నూ ఉర్దూతో సమానస్థాన మంతటనూ కచ్చేరీలలోనూ, బళ్ళలోనూ సర్వత్ర కలుగునట్లు శాసింతురుగాక. శ్రీ ప్రభువుగారికి ప్రియమైనభాషలను ప్రభుత్వమువారు చాగా పోషించి వృద్ధికి తెచ్చి లక్షలప్రియమైన ప్రజల కృతజ్ఞతలకు పాత్రులగుదురుగాక.

గంభీరోపన్యాసము.

మహబూబు నగరు, ది. ౧౯ ౪౪

శ్రీ స్వామిగారు ౧౫ తారీఖునాడు దయచేసిరి. ఆర్యప్రభాకర్ గారియింటిలోనే విడిది ఏర్పాటు చేసుకొనిరి.

స్వామిగారు, రాజు ఏలాంటివాడై యుండాలి, ఆతని ప్రజ ఎట్లాయుండాలి అన్న విషయమును బోధిస్తు అశ్వపతియనురాజు ఉపమానమెత్తుకొని, ఒకఋషి ఆతనియొద్దకువచ్చి భోజనము తీసుకొనవలె కోరించెను ఎందుకనగా రాజులు చాలావరకు దుష్కార్యములు చేయుచుందురు కావున వారు పాపాత్ములనియు, అతనివద్ద భృత్యవర్గ దృఢమయ్యే [illegible] భోజనము చేయరాదని చెప్పెను. అప్పుడారాజు తనప్రజలు సత్యవాక్ పరిపాలురనియు మద్యపాన నిరోధకులనియు వ్యభిచారపరాఙ్ముఖులనియు ఎడతెగని ఈశ్వరభక్తులనియు, ప్రజల భారము తానే భరించెదు. అప్పుడా సాధువు "యథారాజా తథాప్రజా"యని ఆతనింటు భుజించుటకొప్పుకొనెను. ఈలాంటిరాజులు ప్రజల మేలుకోరేవారై యుండిరనియు ప్రస్తుతరాజులు ప్రజల మాతృభాషలను, ప్రజలసంస్కృతిని మొదలంటచేసి తమభాషనే తమసంస్కృతినే బలవంతముగా రుద్దసాహసించుచున్నారనిరి.

రాష్ట్రీయభాష ఏర్పడుటకు హిందికాదో అంతవరకుమనరాష్ట్రము బంధవిముక్తి కాజాలదనిరి ఒక ఐర్మాణ్ బాలిక ఉపమాన మెత్తుకొని, ఎప్పుడు ఫ్రెంచ్ భాషనే జర్మనీలో చదివించుచుండిరో, ఆ స్కూలును దర్శించుటకు మహారాణిగారు దయచేసిరి. అప్పుడా బాలికయొక్క తెలివితేటలనుచూచి ఆ రాణి ఏమికావలయునోకోరుకొమ్మన గా తనజాతి సోదరులకు జర్మనీభాషలో శిక్షణవ్యవస్థ చేయవలెనని కోరెదట. కావున భాషయనేది ఎక్కువ ప్రభావము కలదనియు మొదట ఆంగ్లేయులుకూడ తమభాష ఫ్రెంచియుండకపోయె వారిని గులామ్ స్థానమునకుపై ఏర్పాటుచేసి దేశమంతా ఆక్రమించినదే గాక బానిసలుగ చేసినారని తెల్పిరి.

హిందువులు యాత్రలు సేవించినను రామాయణము భాగవతము మొదలగు ముక్తిగ్రంథములను పఠించినను మహమ్మదీయులు ఖురాన్ చదివి ఆసార్లు నమాజు చదివినను మక్కా, మదీనా పోయినను, క్రైస్తవులు బైబిల్ చదివి జెరుసలేము పోయినను భగవంతుడు లభించడనియు భగవంతుడు ఆత్మలోనేయుండును ఆత్మ విశ్వాసముకలిగి ఆత్మలోని పరమాత్మను గుర్తెరుగవలయుననిరి, సత్యాన్వేషకులై మానవసేవచేసిన మోక్షము తనంతటదే లభించుననిరి.

౧౩వ జూలై బుధవారమునాటి సాయంత్రము ౫౦॥ ల. అకు పాతిధర్మశాలలో శ్రీస్వామివారి యుపన్యాసము ప్రార్థనానంతరము ప్రారంభింపబడెను.

సత్యమనుపదార్థమెట్టిది? దానిని ప్రకటించుటయే ఆర్యసమాజముయొక్క ముఖ్యోద్దేశమనియు హిందు, ముస్లిం, క్రైస్త, సిక్కు మొదలగుమతస్థులు ఎవరైనాసరే సత్యమునే ఆధారముచేసుకొని సత్ప్రవర్తకులై మెలంగుచు తమవలెనే ఎదుటివారిని కూడా గ్రహించురో వారుకూడ ఆర్యసమాజీయులే యనిరి.

స్టేషను మూలలోనే ఒకరింటిలో చెప్పుకొనుచుండగా ఒక కాన్‌స్టేబల్ ఖాత్రీచేయు విధను ఆపివేసినాడని పండితులవారికి తెలసింపన ఇట్టి అవినీతి కార్యాలు చిన్నచేకగాన్ఫుచేసి పెద్దఅధికారులకు దాపితెచ్చెదరనియు ఈవిషయంలో చర్యతీసుకొని అతనికి తగినశిక్ష ఇవ్వవలసినదని తాను చెప్పినట్లు రిపోర్టరును నోటుచేసుకొమ్మను"

౨౦ జూలై గురువారమువుదయం "ఆర్యకుమార సభ" స్థానమందు నిర్మింపబడెను- ౫౦॥ ౧౦ అకు హవనము ప్రార్థన, సత్యార్థప్రకాశము, ఆర్యకుమారసభ ప్రధాన చదివి ప్రేక్షకులకు వినిపించిరి

శ్రీ స్వామిజీగారు లేచి ఈ యువకసభ వృద్ధి పొందుగాకయని ఆశీర్వదిస్తు జాతినుద్ధరించుటకై శ్రీ స్వామి దయానంద సరస్వతులవారు గురుగోవిందసింగ్ గారి కుమారరత్నములు, మొన్న సత్యాగ్రహములో జైలులో అధికారులతో బదితె దెబ్బలు ధర్మమునకై ప్రాణములు గోల్పోయిన వారి చరిత్రలను తెల్పుచు ప్రతియువకుడు తన ధర్మమునకై ఇలా పాటుపడాలని ఒకగంటవరకు ధర్మోపన్యాసముచేసిరి శాంతిపాఠములో సభ ముగిసెను.

3 గంటలబస్సుకు నారాయణపేటకు వెళ్ళిరి

పత్తిధరలను పడగొట్టినారు!! రైతులారా! వినండి!!

హైదరాబాదు ప్రభుత్వమిట్లు తెలుపుచున్నది బ్రిటిష్‌ఇండియా ప్రభుత్వమువారు ప్రత్తిధరఖండీ ౧కి ౨౦ రూ. కల్లారు ప్రకారం తగ్గించారు తిండి పంటలను వృద్ధిచేసే వాని కిపనిచేసినారు హైదరాబాదు రైతులకు చిన్నపత్తిలో మరీతక్కువధర దొరకును కావున రైతులు తిండిపంటనే యెక్కువ పండించవలెను వాటిధరతగ్గదు కావున రైతులు వ్యాపారములను తగ్గింపవలసివచ్చెను — —

డాక్టర్ హామిదలీ సాహెబ్

మ.ఘ.వ. నిజాంగారు౧౯-౧౦-౫౩ నాటి సుబేదక్కన్‌లో పార్సీలో కొంత కాలముక్రిందట ముస్లిం విద్యార్థి సహాయానికై ౯ లక్షల రూ॥ దానముచేసి యుండిన పై డాక్టరుగారినిగూర్చి ఈ క్రిందివిధముగా పార్సీభాషలో లిఖించి యున్నారు.

"జాతియొక్క యేసేవలతడు చేసియున్నాడో అవి అవశ్యముగాప్రశంసాపాత్రములు. మరియు అతని పేరుకూడా దేశమందు స్మరణీయముగా నుండగలదు."

అధికాహారోత్పత్తి నిర్బంధస్కీము

బ్రాహ్మణపల్లి, ౧౯-౧౦-౫౩.

ప్రభుత్వమువారు అధికాహారోత్పత్తి స్కీమును ప్రవేశపెట్టినారు కాని కొన్ని ప్రదేశములలో ఆయాభూములయొక్క విలువయుక్తి వాటిభూములనుబట్టి ప్రభుత్వ స్కీమునమలుజరుపుట రైతులకు కష్టదాయకముగను కాక నష్టదాయకముగ యున్నది నేను వ్యవసాయకుడను ఎల్లప్పుడు రైతులతో సంబంధముండి మాప్రాంతభూములయొక్క సారాంశము నాస్వానుభవము ప్రభుత్వ దృష్టికి తెచ్చుట సమంజసమని తెలియపర్చుచున్నాను

మాతాలూకాలోని భూములు [illegible] దుబ్బలు వండలు వర్షించే వర్షపాతమునుండి ఆధికస్వరమైనా ఇట్టిభూములను సారవంతము చేయుటకుతగిన ఎరువులు లేవు అథవా దొర్కినను దొరకనవాటిని ఉపయోగించు తెలివితేటలు రైతులకు లేవు ప్రతిరకన్న బూడిదో, బుడారో కంపోస్టులో వేసుకున్న మొదటిసర్త ముఖకే అనగా విత్తనములు భూమిలో పడకముందు [illegible] వేసిన ఎరువు నకిలాం సాగరోగతి అని వింగ్రలకంపులకు కొట్టుకొనిపోవును ఈలాటిభూములలో ఆహారధినుసులు వేసి మరుచటిసంవత్సరము ఆదేభూమిలో ఆహారధాన్యాదులు వేసిన అందులోవేసిన పైరుపంటలు పండజాలవు ఈసంవత్సరము ఆహారధినుసులు అనగా సజ్జలు. జొన్నలు వేసినభూములలో మరుసటి సంవత్సరము వ్యాపారదినుసు అనగా వేరుశనగ ఆముదాలు మొదలగునవివేసి మరుచటి సంవత్సరం అభూమిలో సజ్జలో జొన్నలో వేసినగాని సరిరైతులకంటు పండగలవు ఈలాటి సందర్భములలో ప్రభుత్వమువారిస్కీమును పరిశీలించిన ప్రభుత్వ స్కీము ఈభూములలో నమలుపెట్టుటకెట్లు ఆచరణయోగ్యముకాదో తెలియగలదు

ప్రభుత్వ స్కీము విత్తనాలు వేయుటలో వరేభూమియందు కొన్నిచాళ్లు వ్యాపారదినుసులు కొన్నిచాళ్లు ఆహారదినుసులు వేయవలెనని నిర్బంధముగ సృష్టికరించినారు. ప్రభుత్వస్కీమునను సరించి గతసంవత్సరము తిండి ధాన్యముకేసిన భూమిలో ఈ సంవత్సరము వేరుసెనగ వేసిన అందులో కొన్నిచాళ్లు సజ్జలో జొన్నలో వేయవలసి వుంటుంది. అట్లువేసిన తిండి ధాన్యపుచాళ్లు సెలక్కలు మొలిచిన పంటమాత్రము పండజాలదు. అదియుమగాక ఆహారధాన్యాలు వ్యాపారధాన్యాలు వేసె ఆయాకాలాలు వేరువేరుగనుండును ఆయా పైర్లయొక్క (పొలాలు) కలుపులు తీర్వేరుపద్ధతులలో చేయుగలరు. ఇట్టిపరిస్థితులలో అధికాహారోత్పత్తి స్కీము ఈలాటి భూములలో అమలుజరుపవలయుననే నిర్బంధము ఆహారోత్పత్తికి ఆడ్డుకకాక కొందరు ప్రభుత్వ అధికారులు ఇట్టినిర్బంధ స్కీమును ఆధారముగతీసుకొని మన్నించు పంటలపై రైతులను పీడించే అవకాశమున్నదని రైతులు భీతాహ ఉంచుచున్నారు కావున ప్రభుత్వమువారు అధికాహారోత్పత్తి స్కీము నమలుపెట్ట సాధ్యముగాని భూములను కొంతనే నిర్బంధస్కీమునుండి తొలగించగలరని కోరుచున్నాను.

ఇట్లు
కె. కోదండరామిరెడ్డి
వర్కీతాలూకా ఆంధ్రమహాసభ
సం॥ కార్యదర్శి.

ఈఅధికార మెవ్వరిచ్చిరి

మహబూబునగరు అవ్వల్ తాలూఖ్దారుగారు తౌరక్యాంధ్రములో ౮౦౦ నోటీసులచ్చుకొట్టి పల్లెలలో పంచిపెట్టించారు అందిట్లు వ్రాసినారు "నగదికైన్ల అనగా నేలకెలగోలు అయిదాలు మాగులు వగైరాలు ఇట్టుఅజ్ఞకు వ్యతిరేకంగా, (రైతుల ఖాతాలో మామవ [illegible] ఎక్కువ వత్తసంపేన్) కాస్తుచేసినయెడల ఎకరం ౧కి మామూలు ధారాలకంటె నాలుగురెట్లు ఎక్కువ వసూలు చేయబడును".

సర్కారువారిఆజ్ఞలో మామూలుపన్నుకు మూడింతలపన్ను అధికంగా వసూలు [illegible] యన్నది మరి తాలూఖ్దారుగారు [illegible] ఎలా వసూలు చేస్తారో [illegible] రును ప్రత్యేకా ప్రభుత్వంవారు

వరంగల్ నాలాబజార్ శికింద్రాబాదు

గోలకొండ గ్రంధాలయం

ప్యాషన్.

రచయిత మాదిగొండ మల్లికార్జునరావు బి. ఎస్. సి. ఎల్. ఎల్. బి. గారు. పుటలు, వెల ... దొరుకుచోటు: గ్రంథకర్తగారు, తాడికొండ, గుంటూరు జిల్లా.

[illegible]

కమ్యూనిస్టులారా ఏమి?

కర్త:— శ్రీ ... రావు గారు

[illegible]

పావకోళ్లు.

గ్రంథకర్త — ... రామిరెడ్డిగారు

పుటలు ... వెల ౧—0—0

దొరుకుచోటు, ఆంధ్రభూమి ఆఫీసు, సుల్తానుబజారు హైదరాబాదు దక్కన్

[illegible]

చిందు గార బ్బాయ్

రచయిత ... పుటలు ...

వెల 0—౧—0


దొరుకుచోటు ... సుల్తానుబజారు, ... బెజవాడ

[illegible]

చిరు కానుక.

కర్త:— ... రెడ్డిగారు

[illegible]



The only Popular Paper that reaches the masses in the Dominions
BEST MEDIUM — FOR — ADVERTISEMENT
Vol. 1[illegible] — No 2
27—7—1944

లక్ష రూపాయిల భూరి విరాళం

శ్రీయుత వి, కే, ధగే, బి, ఏ, జి, డి ఏ, గారు

తమకు సంక్రమించినట్టి సుమారు ఒక లక్షరూపాయిల ఆస్తిని ధర్మకార్యాలకై అర్పించివారని యు ఈ క్రిందివారు ధర్మాధికారులుగా నియమింపబడ్డారనియు అనతికాలములో ఒక ప్రణాళిక సిద్ధపరుపబడనున్నదనియు తెలియుచున్నది. ఎస్. ఎం. ఆజం వైస్‌ఛాన్సెలర్ (ఉస్మానియావిశ్వవిద్యాలయము) ఎల్. ఎన్. గుప్త డెప్యూటీ ఫైనాన్షియల్ సెక్రెటరీ ప్రొఫెసర్ సేన్ రాయ్ సక్సేనా రాయుడేవి ప్రసాద్ బాబూ మెహిమొద్దీన్ గారలు

అఖిల భారత స్త్రీల కాంగ్రెస్

హుర్ ముండ గాలు తిరిగి తల ఎత్తినవి

ఆరుసార్లు సైన్యంలో చేరెను

రామాయణ విశేషములు

గ్రంథకర్త:- సురవరము ప్రతాపరెడ్డి

వి. పి. ఎవ్వరికిన్నీ పంపము

పుస్తకాలు గోలకొండ పత్రికాలయములో దొరకును.

శ్రీ పం॥ చి॥ వీరభద్రశర్మగారి వీడ్కోలు

శ్రీ చిదిరమఠం వీరభద్రశర్మగారు ఈ 30 జూలై నాడు కాశీ ప్రయాణం కట్టినారు. వారచ్చట ఒక వీరశైవ పీఠాధిపతులగుచున్నారు. వారికి వీడ్కోలు సభను శ్రీ విజ్ఞానవర్ధినీ పరిషత్తువారు 29 జూలై గురువారం సాయంత్రము 6-30 గంటలనుండి రెడ్డిహాస్టలు లో శ్రీ రాజాబహద్దరు వెంకటరామారెడ్డిగారి అధ్యక్షతలో చేయుచున్నారు. సికింద్రాబాదు హైదరాబాదు నగరాలలోని ఆంధ్రులందరు వీడ్కోలు సభకు విరివిగా రాగలరని ప్రార్థన. పలువురు ప్రముఖులు ఉపన్యసించుచున్నారు.

సు. ప్రతాపరెడ్డి.
కార్యదర్శి.

భువనగిరి తాలూకా

ఆర్గనైజర్లక్లాసు

కొలనుపాక గ్రంథాలయం

ప్రకటన

నోటీసు